BHARATH SAMACHAR DIGITAL

18, సెప్టెంబర్ 2025, గురువారం భారత్ సమాచార్

కార్మికులసేవలు అమూల్యమైనవి: శాంతికుమార్



భారత్ సమాచార్, మహబూబ్ నగర్: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమాలలో భాగంగా భారతీయ జనతా పార్టీ జడ్చర్ల శాఖ, బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం జీపీ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించార. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. శాంతికుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. స్వచ్ఛ భారత్ నినాదంతో మునిసిపల్ కార్మికుల సేవలను గుర్తించి వారికి సన్మానం నిర్వహించారు. "స్వచ్ఛతలో భాగస్వాములైన కార్మికుల సేవలు అమూల్యమైనవి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మునిసిపల్ కార్మికుల కృషికి గౌరవం తెలియజేసి, సమాజంలో వారికీ గౌరవ స్థానం కల్పించేందుకు బీజేపీ కట్టుబడి ఉందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రతాప్ రెడ్డి, మధు, శ్రీనివాస్ గౌడ్, కొరంపేట్ కిట్టు, నడిమింటి శ్రీనివాస్, రాజు, అవినాష్, సామ్య నాయక్, నవీన్, శివ, రాకీ, చెన్నకేశవులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar